బీరప్ప ఆశీస్సులతో అందరూ బాగుండాలి

తోర్నాలలో బీరప్ప దేవుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్, మే 9 : బీరప్పదేవుడి ఆశీస్సులతో అందరూ బాగుండాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు భగవంతుడికి మొక్కుకున్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాలలో బీరప్ప జాతర నిర్వహించారు. హరీశ్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కే మద్దతు

సిద్దిపేట, మే 9 : పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ సిద్దిపేట పట్టణంలోని రాజస్థాన్ మార్వాడి సమాజం సభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావును కలిశారు. హరీశ్ రావు మాట్లాడుతూ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు సమాజం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావును కలిసి మద్దతు తెలియజేస్తున్న మార్వాడీ సమాజం సభ్యులు

వెంకట్రామిరెడ్డికి పాస్టర్ల మద్దతు

వెంకట్రామిరెడ్డికి మద్దతు తెలుపుతున్న పాస్టర్లు

గజ్వేల్, మే 9: మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా గురువారం పాస్టర్ల సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గాడ్ విజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్, జగదేవ్‌పూర్, ములుగు మండలాలకు చెందిన పాస్టర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గాడ్ విజన్ గౌరవ అధ్యక్షుడు నెలమల్లి సికిందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పాస్టర్‌లు శ్రీసాగర్, అబ్రహమ్, శ్రీరాజ్‌పాల్, విక్టర్, జయరాజ్, ఫిలిప్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

హుస్నాబాద్, మే 9: కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినోద్‌కుమార్‌కు మద్దతుగా శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్న రోడ్‌షోకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎస్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగం మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, పట్టణ సమన్వయ కమిటీ కన్వీనర్ గోవిందు రవి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటుతో బుద్ధి చెప్పాలి

కోహెడ లో రోడ్‌షోలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

కోహెడ రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్,హాజరైన ప్రజలు

హుస్నాబాద్, మే 9: దేవుడి పేరు చెప్పి రాజకీయం చేస్తూ ప్రజలను తప్పదోవపట్టిస్తున్న బీజేపీతో పాటు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ వేములవాడకు వచ్చి దేవాలయం అభివృద్ధికి కనీసం నిధులు మంజూరు చేయకపోవడం, అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి దేవాలయాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసిన మోదీ వేములవాడను ఎందుకు విస్మరించాడో ప్రజలు గమనించాలన్నారు. బీజేపీ దేవుడి పేరుతో ఓట్లు గుంజుతుంది తప్ప దేవాలయాలను అభివృద్ధి చేయదని విమర్శించారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఒక్క గుడికి, బడికి కూడా నిధులు మంజూరు చేయించలేదన్నారు. ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతాడని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనంతరం విస్మరించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపన్నీ జూటా మాటలన్నారు. రైతులకు బోనస్ లేదు, సంక్షేమ పథకాల అమలు చేయకుండా మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, రాష్ట్ర నాయకులు పేర్యాల రవీందర్‌రావు, దేవేందర్‌రావు, ఎంపీపీ కొక్కుల కీర్తీసురేశ్, మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మండలాధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, నాయకులు ఆవుల మహేందర్, గవ్వ వంశీధర్‌రెడ్డి, తిప్పారపు శ్రీకాంత్, గవ్వ కిషన్‌రెడ్డి, తడకల రాజిరెడ్డి, కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ కుర్మాచలం

సిద్దిపేట, మే 9 : తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచం గర్వపడేలా అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేనని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కుర్మాచలం అన్నారు. గురువారం సిద్దిపేటలోని మాజీ మంత్రి హరీశ్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ఆర్ఐ సెల్ నాయకులు మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను దూరం చేసుకుని ప్రజలు బాధపడుతున్నారని ఈ విషయాన్ని ప్రచారంలో తమతో చెప్పుకున్నారనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు ప్రశాంత్, రాజ్ కుమార్ ప్రవీణ్, వినయ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

హుస్నాబాద్‌రూరల్, మే 9 : మండలంలోని భల్లూనాయక్‌తండాకు చెందిన లకావత్ రామన్న, వంగరామయ్యపల్లికి చెందిన శ్యామకూర కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగం మదన్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ

సిద్దిపేట/గజ్వేల్,మే 9 : సిద్దిపేట పట్టణంలోని కాళ్లకుంట కాలనీలోని బస్తీ దవాఖానను గురువారం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గజ్వేల్ పట్టణంలో ప్రైవేటు దవాఖానల వైద్యులు, ల్యాబ్ నిర్వహకులతో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో భాగంగా ఆయన మాట్లాడారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో వినోద్ బాబ్జీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), మే 9 : మద్దూరు మండలంలోని రేబర్తిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం అడిషనల్ డీఆర్డీవో బాలకృష్ణ పరిశీలించారు. గ్రామంలోని హరిత నర్సరీని ఆయన సందర్శించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈసీ పరశురామ్, టీఏ వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఎఫ్ఏ ఐలయ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు ఉత్తవే..

సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం నాగరాజు

బెజ్జంకి, మే 9 : కాంగ్రెస్ మోసపూరిత మాటలకు మళ్లీ ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు కోరారు. మండల కేంద్రంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. ప్రజలు ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు కనంగడ్ల రాజేశం, దీటి బాలనర్సు, ఏల శేఖర్ బాబు, బిగుళ్ల మోహన్, లింగాల బాబు, కనగండ్ల శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

తొగుట/చేర్యాల/సిద్దిపేటరూరల్/మిరుదొడ్డి,మే 9 : ఎంపీ ఎన్నికల సందర్భంగా గురువారం తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట, ఘనపూర్ గ్రామాల్లో చేర్యాల పట్టణంతోపాటు ఆకునూరు, మద్దూరు మండలంలోని కొండాపూర్, నర్సాయపల్లి గ్రామాల్లో, మిరుదొడ్డి మండలంలోని అల్వాల, చెప్యాల రుద్రారం గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రాఘవాపూర్, పుల్లూరు గ్రామాల్లో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్సై అపూర్వ రెడ్డి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సిద్దిపేట వన్,టూటౌన్ సర్కిల్ పరిధిలో సీఐ లక్ష్మీ బాబు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను బొందపెట్టాలి

గజ్వేల్, మే 9: భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామాన్ని ప్రమాదంలో పడేసి ప్రజా సంక్షేమాన్ని సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలేసిన నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నాల కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్‌ను బొందపెట్టాలని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జక్కుల రాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి, బాల్నర్సయ్య, గంగాల మల్లేశం, కృష్ణ, కనకయ్య, బాలకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- పార్లమెంటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా

మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా

హుస్నాబాద్, మే 9: ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ ముగిసే వరకు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని పార్లమెంటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అమిత్ కటారియా అన్నారు. గురువారం కలెక్టర్ మను చౌదరితో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మోడల్ స్కూల్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌ను సందర్శించారు. అనంతరం ఆర్డీవో సమావేశ మందిరంలో జరిగిన సెక్టోరియల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రూట్ ఆఫీసర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 13న పోలింగ్ ఉన్నందున 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఈవీఎంలతో పాటు పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎన్నికల డీటీ రుక్మిణి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

దుబ్బాకలో ఇంటింటి ప్రచారంలో వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీత

ప్రచారంలో వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీత, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సతీమణి సుజాత

దుబ్బాక,మే9: బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైయిందని, ఈ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవచ్చని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీత అన్నారు. గురువారం రాత్రి దుబ్బాక పట్టణంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, బీఆర్ఎస్ నాయకురాలు సోలిపేట సుజాత, మున్సిపల్ చైర్పర్సన్ గన్నే వనితాభూంరెడ్డిలతో కలిసి వెంకట్రామిరెడ్డి సతీమణి ప్రణీత ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, నాయకులు రొట్టే రాజమౌళి, ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'మల్లన్న' ఆశీస్సులతో ఘన విజయం ఖాయం

ప్రత్యేక పూజలు చేసిన భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశం

పూజలు చేస్తున్న క్యామ మల్లేశం

చేర్యాల, మే 9 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆశీస్సులతో పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకుని విజయ దుందుభి మోగించడం ఖాయమని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. గురువారం కొమురవెల్లి ఆలయంలో మల్లికార్జున స్వామిని దర్శించుకుని పట్నం వేసి పూజలు నిర్వహించారు. భువనగిరి జడ్పీ చైర్‌పర్సన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, ఎంపీపీ తలారి కీర్తనాకిషన్, జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, మండల అధ్యక్షుడు గీస భిక్షపతి,మాజీ సర్పంచ్‌లు విజేందర్, గొల్లపల్లి కిష్టయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామండ్ల కమలాకర్, గదరాజు చందు, నాయకులు ఉన్నారు.

నేడు సిద్దిపేటలో కేసీఆర్ రోడ్ షో

సిద్దిపేట, మే 9 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేపట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుక్రవారం సిద్దిపేటలో రోడ్ షో నిర్వహించనున్నారు. సాయంత్రం 7గంటలకు ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్ షో జరగనున్నది. ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టణంలో భారీ ఏర్పాట్లు చేశారు.

ప్రజలను వంచించిన బీజేపీని ఓడించాలి

హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం

సిద్దిపేట టౌన్,మే 9 : గత ఎన్నికల్లో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను వంచించిన బీజేపీ ఏ మొఖం పెట్టుకొని తిరిగి ఓటు వేయమని అడుగుతుందని హిందూ మజ్దూర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు ఇదారి మల్లేశం మండిపడ్డారు. సిద్దిపేట మజ్దూర్ సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం నేతలు లక్ష్మణ్, రాకేశ్, రాజు,అర్జున్ సింగ్, సుదర్శన్, మనోహర్ సింగ్, ఆనంద్, కనకయ్య, తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన

రాయపోల్,మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ఎంతో ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేఆర్ భీమసేన అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రానున్న రోజుల్లో యువతకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. తొగుట మండల కో -అప్షన్ సభ్యులు కలీముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఆసబాబు, రాజు, మంజూర్ తదితరులు ఉన్నారు.

పిల్లలతో ప్రచారం ఏంటి?

కోహెడ మే 9 : పిల్లలతో ఎన్నికల ప్రచారం ఎంటీ అని బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలుస సుభాష్ ప్రశ్నించాడు. గురువారం ఆయన కోహెడలో విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా చిన్నపిల్లలతో పనిచేపిస్తే వెంటనే 1098కి సమచారం ఇవ్వాలన్నారు.

తొగుట : కాన్గల్‌లో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి

చేర్యాల మండలంలోని ఆకునూరులో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం

వర్గల్ : గౌరారంలో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి): కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సిద్దిపేట : లింగారెడ్డిపల్లిలో ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తనయుడు భరద్వాజ్ రెడ్డి



అక్కన్నపేట: మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సాంబరాజు

సిద్దిపేట: పట్టణంలోని 23 వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ,బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముమ్మర ప్రచారం

గులాబీ నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గురువారం మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేయగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 9

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేటరూరల్ : ఇంద్రగూడెంలో ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



గజ్వేల్ : అలిరాజ్‌పేటలో ప్రచారంలో పాల్గొన్న వెంకట్రామిరెడ్డి వదిన సుదతిజయచంద్రారెడ్డి



దుబ్బాక టౌన్ : చేర్వాపూర్ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ధూళిమిట్ట: రెడ్యానాయక్‌తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్ మండలం నర్సన్నపేటలో ప్రచార చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట టౌన్ : ప్రచారం చేస్తున్న 5వ వార్డు కౌన్సిలర్ వినోద్‌గౌడ్

గజ్వేల్‌లోని 8వ వార్డులో డమ్మీ ఈవీఎంతో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్

గజ్వేల్‌లోని 13వ వార్డులో ప్రచారం చేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరుణ

హుస్నాబాద్‌లోని 15వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితా వెంకట్

జగదేవ్‌పూర్ : నిర్మల్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్